నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకం

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 8 : నేరాలను ఛేదించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పరిగి మండలం రంగంపల్లి గ్రామాన్ని సందర్శించిన సీఐ శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులతో మాట్లాడుతూ ఏవైనా అల్లర్లు జరిగినపుడు, దొంగతనాలు జరిగినప్పుడు, కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిపోయే విషయాలు తెలుసుకోవడంతోపాటు నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని సీఐ కోరారు. ప్రతిఒక్కరు తమ బాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు ఏకరూప దుస్తుల క్లాత్ పంపిణీ

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 8 : ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ళలో చదువుతున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల క్లాత్‌ను మహిళా సంఘాలకు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాకేశ్ రెడ్డి, హెచ్ఎం వెంకట్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేశ్, నర్సింహులుగౌడ్, వెంకట్‌రాములు గౌడ్, వసంత, సాయన్న, రాంచంద్రయ్య, రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి, మల్లికార్జున్, మొగులయ్య నాయకులు పాల్గొన్నారు.

హోటళ్లు, బేకరీలకు జరిమానా

వికారాబాద్, ఏప్రిల్ 8: ఉన్నతాధికారుల ఆదేశాల మేరుకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఈ నెల 3 నుంచి తనిఖీలు చేపట్టారు. మూడు రోజుల పాటు పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలు తదితర వాటిపై దాడులు చేశారు. మొదటి రోజు పరిశుభ్రత పాటించని ఐదు మందిని గుర్తించి వారికి జరిమానాలు విధించారు. రెండో రోజు ఏడుగురికి జరిమానాలు విధించారు. మూడో రోజు 10 మందికి జరిమానాలు విధించి ఆహా రం నాణ్యత, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గత మూడు రోజులలో బేకరీలు, హోటళ్లు తదితర వాటిని మొత్తం 22 తనిఖీలు చేశారు. రూ.23500లు వసూలు చేశారు. రూ500 నుంచి రూ.5వేల వరకు, నాణ్యతను బట్టి జరిమానాలు విధించారు. మొదటి సారిగా తక్కువ జరిమానా వేయడం జరిగిందని, మరో సారి ఇలాగే జరిగితే తీవ్రతను బట్టి షాపులు సీజ్ చేయడం, కేసులు నమోదు చేయడం వంటివి చేస్తామని అధికారులు హెచ్చరించారు. కుళ్లిన ఆహార పదార్థాలు చికెన్, మటన్, కడగని వాటర్ బాటిళ్లు, కెమికల్స్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. బేకరీలు, పాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లు తదితర తినుబండరాలు ఉన్న ప్రాంతాలను తనిఖీలు చేయనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.

కులకచర్ల, ఏప్రిల్ 8 : మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా రూ. ఆరు లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ బాలయ్య, రాములు మంగళవారం ప్రారం భించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింహులు, నాయకుడు నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండ్లి చేసుకుంటానని నమ్మించి...

బంజారాహిల్స్, ఏప్రిల్ 8 : పెండ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేసి ముఖం చాటేసిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాయత్రీహిల్స్ లో ఉంటున్న యువతి(24) ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అదే సంస్థలో ఉద్యోగం చేస్తున్న కర్నూల్‌కు చెందిన బత్తుల సాకేత్‌రెడ్డి(26) అనే యువకుడితో స్నేహం ఏర్ప డింది. కొన్నాళ్ల తర్వాత ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ ఒకే ఫ్లాట్‌లో ఉండాలని నిర్ణయించుకున్నారు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను శారీరకంగా వాడుకు న్నాడు. పెండ్లి మాటెత్తిన ప్రతిసారి మా సోదరి పెండ్లి అయిన తర్వాత చేసుకుందామని వాయిదా వేసేవాడు. పెండ్లి ప్రస్తావ వచ్చే సరికి వీరిద్దరి మధ్య రెండేళ్లగా గొడవలు జరుగుతూ మరింత పెరిగా యి. ఉద్యోగానికి సరిగా వెళ్లకుండా ఇంట్లో ఉంటున్న సాకేత్‌రెడ్డిని నిలదీయడంతో చెప్పకుండా వెళ్లిపోయాడు. అతడిని వెతుక్కుం టూ వెళ్లగా సంగారెడ్డిలో ఉన్నట్లు తేలింది. అక్కడికి వెళ్లి పెండ్లి గురించి ప్రశ్నించగా తాను సొంతూరికి వెళ్లి కుటుంబసభ్యులను ఒప్పించి వస్తానని, తర్వాత పెళ్లి చేసుకుందామంటూ చెప్పాడు. కొన్నాళ్ల తర్వాత సాకేత్‌రెడ్డి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ముఖం చాటే శారు. సొంతూర్లో అతడి కుటుంబసభ్యులకు కాల్ చేసినా తమకు సంబంధం లేదంటూ తేల్చి చెప్పారు. దీంతో బాధితురాలు మం గళవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

కొత్తపల్లిలో సమస్యల లొల్లి

- నెలలు గడుస్తున్నా ఏర్పాటు కాని వీధి లైట్లు
- ప్రమాదకరస్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్లు
- వృథాగా పోతున్న తాగునీరు

కంచలేక ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

పూడూరు, ఏప్రిల్ 8: గ్రామ పంచాయతీలకు సర్పంచుల పదవీ కాలం ముగిసిన నుంచి గ్రామ కార్యదర్శులకే పంచాయతీలోని సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు గ్రామాల్లోని వీధుల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి. ఇందుకు భిన్నంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడూరు మండలం కొత్తపల్లి గ్రామంలో సుమారుగా 200ల ఇండ్లు ఉంటాయి. ఈ గ్రామంలోని ఎస్సీ వార్డులో స్తంభాలకు ఉన్న లైట్లు ఖాళీపోయి నెలలు గడుస్తున్నా నేటికి వీధిలైట్లు ఏర్పాటు చేయడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం తీవ్రంగా కొడుతున్న ఎండలకు రోజు రోజుకు భూగర్భజలాలు అడుగంటుతున్న తరుణంలో తాగునీటిని వృథా చేయకుండా వాడాల్సి ఉంది. గ్రామంలో తాగు నీటి కోసం కరెంట్ మోటర్ ఆన్ చేయగానే ట్యాంక్ వద్ద ఉన్న పైపులైన్‌లో నీరు వృథాగా కాల్వలో పోతున్నాయి. మిషన్ భగీరథ నీరు సైతం ఒక్కొరోజు సరిగ్గా రావడంలేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన దండుగడ్డలో బోరునుంచి నేరుగా గ్రామానికి వచ్చే పైపులైన్ పగిలిపోయి రోజులు గడుస్తున్నాయి. ఈ పైపులైన్‌ను బాగు చేయించక పోవడంతో తాగునీటిలో కలుషితమైన నీరువచ్చే అవకాశం ఉంది. మురుగు కాల్వలో చెత్త పెరుకుపోవడంతో దోమలు ఈగలు చేరి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు నేలకు తాకుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచలేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని గ్రామస్తుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక మార్లు అధికారులకు చెప్పినా పటించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు గ్రామాల్లో పర్యటిస్తే కొంత సమస్యలు పరిష్కారమౌతాయని పలువురు పేర్కొంటున్నారు.

వృథాగా పోతున్న తాగు నీరు

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

వీదిలైట్లు ఖాళీపోయి నెలలు గడుస్తున్నా కొత్త లైట్లు వేయడంలేదు. మా ఇండ్లు గ్రామ చివరిలో పొలాల సమీపంలో ఉన్నాయి. బోరు మోటర్ ఆన్ చేస్తే ట్యాంక్‌లకు వెళ్లకుండానేరుగా నీరు వస్తుంది. మా వార్డుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు రాలేదు. మీషన్ భగీరథ నీరు గ్రామంలో ఒక్కొక్కరోజు రావు. గతంలో సర్పంచ్‌లు ఉన్నపుడు గ్రామ పంచాయతీ వార్డులో తిరిగిచూసి సమస్యలు తెలుసుకునే వారు. అధికారులు ఇప్పటికైనా నీటి పైపులైన్‌ల మరమ్మత్తులతో పాటు స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. –ఎ.చంద్రమ్మ, కొత్తపల్లి గ్రామం, పూడూరు మండలం

విద్యుత్ సరఫరాలో
అంతరాయం

కొడంగల్, ఏప్రిల్ 8 : కొడంగల్‌లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ, ఏడీఈలు తెలిపారు. కొడంగల్‌లో 11కేవీ బుల్కపూర్,కార్గిల్ కాలనీలలో లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నందున ఉ. 11గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 3గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు. బుల్క పూర్, చిట్లపల్లి, కాజాహైమద్‌పల్లి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

జీవితంపై విరక్తితో ఆత్మహత్య

బొంరాస్‌పేట్,ఏప్రిల్ 8: మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో జీవితంపై విరక్తితో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొడంగల్ పట్టణానికి చెందిన నడిమింటి మల్కప్ప (34) అనే వక్తి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మండలంలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన గొటికె రాములు కుమార్తె నర్సమ్మతో వివాహం జరిగింది.వివాహం తర్వత కుటుంబ పోషణభారం కావడంతో జీవితంపై విరక్తి చెంది భార్య పుట్టిన ఊరిలో వారి పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ తెలిపారు.

ఉపాధ్యాయురాలిపై
అభ్యంతరకర వీడియో వైరల్

వెంగళరావునగర్, ఏప్రిల్ 8 : మెదక్ జిల్లా రామాయంపేట్ కు చెందిన వర్షిణి టీవీ నిర్వాహకుడు నరేందర్, చిలుకా గంగాధర్ లు ఎస్.ఆర్.నగర్‌లో నివాసం ఉండే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురా లు(43)పై అభ్యంతరకరమైన వీడియో తయారు చేసి వైరల్ చేయసాగారు. పాతికేళ్ల క్రితం గంగాధర్ ఆమెని ఇబ్బంది పెట్టడంతో గతంలో రామాయంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001లో ఉపాధ్యాయురాలికి పెండ్లి అయిన తర్వాత కూడా ఇబ్బందులు పెట్టడంతో ఆమె అప్పట్లో అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసు మెదక్ కోర్టులో ఉండగా పెద్ద మనుషుల సమక్షంలో రాజీ కుదిరింది. దాంతో ఆమె ఆ కేసు ఉపసంహరించుకుంది. కాగా మళ్లీ ఉపాధ్యాయురాలిపై అభ్యంతరక రమైన వీడియో వైరల్ చేసి వేధింపులకు పాల్పడుతుండటంతో ఎస్.ఆర్.నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 8 : కాగ్నావాగు నుంచి కొడంగల్‌కు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీస్‌లు పట్టుకున్నారు. ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ తెలిపిన వివరాల ప్రకారం 8వ తేది సోమవారం రాత్రి 2గంటల సమయంలో ఇసుక లోడ్‌తో కొడంగల్ వైపు వెళుతున్న 3 ట్రాక్టర్లను రేగడి మైలారంలో పట్టుకున్నట్లు తెలిపారు.ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి మహంతీపూర్ గ్రామానికి చెందిన బంద్యయ్య, మహేందర్, అంజి పై కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసు క తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

మహిళ పై కత్తితో దాడి..పరిస్థితి విషమం

మన్సూరాబాద్, ఏప్రిల్ 8: అర్ధరాత్రి సమ యంలో ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన మహిళ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొం దుతోంది. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వినోద్ కుమార్ కథనం ప్రకారం.. బడంగ్ పేటకు చెందిన వి. లక్ష్మి (40)ని గుర్తుతెలియని ఓ వ్యక్తి ఏదో పని ఉందంటూ సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఎల్బీనగర్, దానాపూర్ రోడ్డులోని రిషి కిచెన్ వెను క ప్రాంతం లోకి ఆ మహిళను తీసుకెళ్లాడు. డబ్బుల విషయంలో ఇరువురి మధ్య గొడవ జరగగా, విచక్షణ కోల్పోయిన గుర్తుతెలి యని వ్యక్తి తన వద్ద ఉన్న కత్తితో లక్ష్మి కడుపు, ముఖంపై దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి. ఆమె రక్తపు మడుగులో పడి ఉండగా స్థానికులు గమనించి ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఆ మహి ళను మలక్‌పేట్‌లోని కృతిక దవాఖానకు చికిత్స నిమిత్తం తరలిం చారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, దాడి జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

లేడీస్ హాస్టళ్లలో జొరబడిన దొంగ..
యువతుల ల్యాప్ టాప్ బ్యాగుల చోరీ

వెంగళరావునగర్, ఏప్రిల్ 8 : లేడీస్ హాస్టళ్లలోకి ఓ దొంగోడు జొరబడ్డాడు. అర్ధరాత్రి దాటాక రెండు లేడీస్ హాస్టళ్ళల్లోకి దర్జాగా జొరబడి యువతుల ల్యాప్ టాప్ లతో పాటు విలువైన వస్తువులు చోరీ చేసి వెళ్లడం సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ కు చెందిన సింధు (29) నగరంలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ మధురానగర్ లోని శ్రీ సాయి సద్గురు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఐదేళ్ల నుంచి నివాసం ఉంటోంది. సోమవారం అర్ధరాత్రి దాటాక 3 గంటల సమయంలో ఓ దొంగ లేడీస్ హాస్టల్లోని ఆమె రూమ్‌లోకి ప్రవేశించి, ల్యాప్‌టాప్ బ్యాగును చోరి చేసి అక్కడి నుంచి ఉడాయించాడు. తెల్లారక చూసుకుంటే తన బ్యాగ్ కనిపించకపోవడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే ఏపీ మంగళగిరికి చెందిన యువతి కె.మనస్వి (24) సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూ మధురానగర్ లోని రామిరెడ్డి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో నివాసం ఉంటోంది. సోమవారం రాత్రి హాస్టల్లోని రూమ్ లో మనస్వి గాఢనిద్రలో ఉండగా ఆమె రూమ్‌లోకి దొంగ జొరబడి ల్యాప్ టాప్, ఛార్జర్, విలువైన వస్తువుల గల బ్యాగును అపహరించి పరారయ్యాడు. రెండు హాస్టళ్లలో చోరీ చేసి బ్యాగులతో దొంగ ఉడాయించడం అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఓ లేడీస్ హాస్టల్లో వాచ్‌మన్ లేకపోవడం..మరో హాస్టల్లో వాచ్‌మన్ ఉన్నా అతను నిద్రపోవడంతో దొంగకు అడ్డంకులు లేకుండా పోయాయని, హాస్టళ్ల నిర్వాహకులు భద్రతను గాలికి వదిలేశారని యువతులు వాపోయారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు వేర్వేరుగా కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటరు జాబితా సవరణపై పార్టీలతో సమావేశం

కొడంగల్, ఏప్రిల్ 8 : ఓటరు జాబితా సవరణ ఇతర అంశాలపై కొడంగల్ తహసీల్దార్ విజయ్ కుమార్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఓటర్ జాబితా సవరణతోపాటు కొత్తగా 18 ఏండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు నమోదు కోసం బీఎల్‌వోలను నియమించుకోవాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీలు అనిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక ఆవిష్కరణ

కులకచర్ల, ఏప్రిల్ 8 : ఈ నెల 12న కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు పరిగి అశోక్ తెలిపారు. మంగళవారం చౌడా పూర్ మండల కేంద్రంలో విగ్రహావిష్కరణ గోడపత్రికను గ్రామ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు వెంకటేశ్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, చౌడాపూర్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు ప్రభు, కొత్తపల్లి చెన్నయ్య, భరత్‌కుమార్, నసీర్, అంజయ్య, గోపాల్, నర్సింహులు, వెంకటేశ్, యాదయ్య, నవీన్, మల్లేశ్, నర్సింలు, దళిత యువశక్తి యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని పుట్టపహాడ్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువజన సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, నాయకులు హరినాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గుండుమల్ల నర్సింహులు, బిచ్చయ్య, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

యాదవ కురువ సంఘం మండల అధ్యక్షుడిగా బాలప్ప

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 8: జాతీయ యాదవ, కురువ హక్కుల పోరాట సమితి బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడుగా కొత్తూర్ గ్రామానికి చెందిన బాలప్పను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు అయనకు సన్మానం నిర్వహించారు.క్రార్యక్రమంలో బాల్‌రాజ్, భీంరెడ్డి, చంద్రయ్య, లక్ష్మయ్య, చందు, బాలప్ప, చిన్నయ్య, సోమ్లానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇనుప సీకులు గుచ్చుకొని
రైల్వే కూలి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 8: విధులు నిర్వహించడానికి రైలు పట్టాల పక్కన వెళుతుండగా ఇనుప సీకులు గుచ్చుకొని ఓ రైల్వే కూలి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకా రం.. ఒరిస్సాలోని లచ్చి పేట, మాల్ కంగిరి ప్రాంతానికి చెందిన మోతిలాల్ బాసు కుమారుడు సీబంత్ బాసు(60) వృత్తిరీత్యా రైల్వేలో కూలిగా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం మలక్‌పేట్, దబీర్ పుర రైల్వే స్టేషన్ల మధ్య విధులు నిర్వహించడానికి పట్టాల పక్కన నడుచుకుంటూ వెళుతుండగా ఇనుప సీకులు, కంకర గుచ్చుకొని కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమ్మయ్య తెలిపారు.

NOTICE SHOW CAUSE

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : TANDUR, VIKARABAD DIST AT TANDUR
E.A No. 46 of 2013
in
E.P. 27 OF 2013

Between:
Vittal Singh died per Lrs
...Petitioners/Decree holders
And
Neelakanta Rao and Others ...Respondents/JDrs
To,
1 Mahadevi W/o Balaji
Age 31 Years Occ: house hold
R/o Bidar Karnataka
2 Swapna W/o Mahesh
Age 26 Years Occ: House hold
R/o. Jodbhavipet, Sholapur
both are daughters of late Neelakanta Rao
S/o Tukaram R/o Malkapur Village
Tandur Mandal Vikarabad Dist.

WHEREAS the You 1 and2 are the daughters of late Neelakanta rao s/o Tukaram r/o Malkapur Village Tandur and the said Neelakanta rao during his life time alienated his land sy no 75/30 to an extent of 4 acres 35 guntas at Malkapur village Tandur Mandal Vikarabad dist under an agreement of sale to decree holder T.Vittal singh and the said Vittal Singh during his life time filed a suit O.S.No. 71 of 2002 for specific performance of agreement of sale before the Hon'ble court of Junior Civil Judge Tandur and the said suit was decreed on 10-04-2003, directing Neelakantarao to execute the sale deed infavour of T.Vittal Singh. That the said Vittal singh died living behind his wife and daughters and son as his legal heirs and the said legal heirs filed E.P and above E.A 46 of 2013 to bring them as legal heirs in E.P. 27 of 2013and the said E.A No. 46 of 2013posted on 10-04-2025 for your appearance You are hereby wanted to appear in this court in person or by pleader duly instructed on the 10-04-2025 at 10.30 O'clock in the forenoon to show cause of against the Application, Failing which the said Application will be heard and determined exparty.

//By Order Court//
Sd/- B.BHAVANAPPA,
Advocate,
2-2-226/2A ,Shanthi Nagar, Tandur,
Vikarabad Dist., Cell: 9441428369

ప్రభుత్వ స్థలంపై కన్నేశాడు

రూ.12 కోట్ల విలువైన స్థలం కబ్జా
వ్యాపారిపై కేసు నమోదు

బంజారాహిల్స్ రోడ్డు నెం 2లో ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

బంజారాహిల్స్, ఏప్రిల్ 8: నగరం నడిబొడ్డు ఉన్న సుమారు 300 గజాల ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా ఆక్రమించిన వ్యాపారితో పాటు మరో వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోద యింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. షేక్‌పేట మండలం సర్వే నెం బర్ 403/పీలోకి వచ్చే బంజారాహిల్స్ రోడ్ నెం 2లో టీఎస్ నెంబర్ 1పి, బ్లాక్ హెచ్, వార్డు 9లో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలానికి వెనకాల జూబ్లీ హిల్స్ రోడ్ నెం 8లోని సత్వా ఎన్‌క్లేవ్‌లో జీహెచ్ఎం సీ ట్రీ పార్కును అనుకుని గుంటి శ్రీధర్‌రావు అనే వ్యాపారి ఇంటి నిర్మాణం చేపట్టారు. కాగా తన ప్లాటును ఆనుకుని ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలంపై కన్నేసిన శ్రీధర్‌రావు గత కొన్ని రోజులుగా బండరాళ్లను తొలగించి చదును చేశారు. భవన నిర్మాణసా మగ్రిని తెచ్చి అక్కడ వేయడంతో పాటు ఏకంగా భారీ షెడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ స్థలంలో ఆక్రమణలను తొలగించాలంటూ రెవెన్యూ సిబ్బంది హెచ్చ రికలు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో పాటు తనకు అనేకమంది రాజకీయ ప్రముఖులతో పరిచయాలు ఉన్నాయని, నా జోలికి వస్తే మీరు ఇబ్బం దులు పడతారంటూ దబాయిస్తున్నాడు. ఈ క్ర మంలో సోమవారం రాత్రి ప్రభుత్వ స్థలంలో హిటాచీ యంత్రంతో పను లు చేస్తుండడంతో సమా చారం అందుకున్న సికింద్రాబాద్ ఆర్డీవో సాయి రా మ్, షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డి అక్కడకు చేరుకుని ఆ స్థలంలో వెలిసిన ఆక్రమణల ను తొలగించి నిర్మాణ సామగ్రిని సీజ్ చేశారు. ప్రభు త్వ స్థలంలో పనులు చేస్తున్న హిటాచీ యంత్రాన్ని సీజ్ చేశారు. ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేయగా 288 గజాలుగా తేలింది. ఈ స్థలం మార్కెట్ విలువ సుమారు రూ.12కోట్లు ఉండ వచ్చని అధి కారులు తెలిపారు. గత కొంతకాలంగా ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్ని స్తున్న ట్లు గుర్తించి హెచ్చరించినా పట్టించుకోకపోవడంతో వ్యాపారి గుంటి శ్రీధర్ రావుతో పాటు కాంట్రాక్టర్ నర్సిం గరావు పై కేసు నమోదు చేయాలని తహసీల్దార్ అనితారెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం
80966 77668
: 80966 77962